**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు — జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు — మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు:

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 266 | ఆదివారం 27-04-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## బిఆర్ఎస్ సభను బహిష్కరించాలి

### కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హనుమకొండ,ఏప్రిల్26:** వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ సభను వరంగల్ ప్రజలు బహిష్కరించాలని అన్నారు శనివారం వరంగల్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో బీఆర్ఎస్‌పై రాజేందర్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో వరంగల్‌ను విధ్వంసం చేశారని ఆరోపించారు. వరంగల్ జిల్లాను ఆరు ముక్కలు చేశారని మండిపడ్డారు.

వరంగల్‌కు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. సభను పాత కరీంనగర్ జిల్లా.. ఇప్పటి హనుమకొండ జిల్లాలో పెట్టుకుని ఛలో వరంగల్ అంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ సభకు వరంగల్‌కు ఏం సంబంధమని నాయిని రాజేందర్ రెడ్డి ప్రశ్నించారు.

# అన్నలకు మరో ఎదురుదెబ్బ



## కర్రిగుట్టల్లో భారీ ఎన్ కౌంటర్.. 38 మంది మృతి?

### ఒక జవాన్ కు తీవ్రగాయాలు, కీలక దశకు భద్రతా దళాల కూంబింగ్!

### తెలంగాణ -ఛత్తీస్గఢ్ సరిహద్దులో హై టెన్షన్

**తొవ్వ డెస్క్ ఏప్రిల్ 26**

మావోయిస్టు అగ్రనేతలే టార్గెట్గా ఛత్తీస్గఢ్ -తెలంగాణ సరిహద్దుల్లోని కర్రిగుట్టల్లో కేంద్ర భద్రతా బలగాలు చేపట్టిన కూంబింగ్ లో భాగంగా భారీ ఎన్ కౌంటర్ జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఎన్ కౌంటర్లో 38మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ప్రచారం జరుగుతోంది. భారీ సంఖ్యలో మావోయి స్టులు ఉన్నారనే పక్కా సమాచారంతో కర్రిగుట్టల్లో భద్రతా దళాలు వరుసగా ఐదో రోజు కూడా గాలింపు చర్యలు చేపట్టాయి. కేంద్ర పారమిలటరీ బలగాలు, ఛత్తీస్గఢ్ పోలీసులు పూజారి కాంకేర్, భీమవరంతో పాటు కస్తూరిపాడు.గంజపర్తి, నంబి,ప్రాంతాల్లో సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తు న్నాయి. ఈ క్రమంలో శుక్రవారం చోటు చేసుకున్న ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందినట్లు అధికారులు ధృవీ కరించగా కర్రిగుట్టల్లో జరిగిన ఎన్ కౌంటర్లో మావోయిస్టులు భారీ సంఖ్యలో చనిపోయినట్లు తెలుస్తోంది. దీన్ని అధికారి కంగా ధృవీకరించాల్సి ఉంది. ఓ జవాన్ సైతం తీవ్రంగా గాయపడినట్టు సమాచారం.

**ఆకాశ మార్గాన హెలికాప్టర్ తో బాంబుల వర్షం..**

ఐదు రోజులుగా సాగుతున్న సెర్చ్ ఆపరేషన్లో తీవ్రమైన ఎండ భద్రతా బలగాలకు ఇబ్బందిగా మారడంతో హెలికాప్టర్లు, డ్రోన్ల సాయంతో మావోయిస్టులు ఉన్న స్థావరాలను గుర్తించి బాంబులు వర్షం కురిపిస్తున్నట్లు తెలుస్తోంది. కూంబింగ్ కారణంగా అడవుల్లో నుంచి వినిపిస్తున్న భారీ శబ్దాలు, తుపాకుల మోతలతో స్థానిక అదివాసీలు గిరిజనులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. కాగా కూంబింగ్ ఆపాలని ఇప్పటికే మావోయిస్టులు, పౌర హక్కుల నేతలు ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు. శాంతి చర్చలతో



సమస్య పరిష్కారం అవు తుందని తాము భావిస్తున్నామని అయినా ప్రభుత్వం భిన్నంగా ఆలోచిస్తోందని నిన్న బస్తర్ మా వోయిస్టు పార్టీ ఇన్చార్జ్ రూపేశ్ లేఖ విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయినా సైన్యం మాత్రం సెర్చ్ ఆపరేషన్ కంటిన్యూ చేస్తోంది....

**హిడ్మానునే టార్గెట్ చేసిన కేంద్ర బలగాలు? ..**

ఆపరేషన్లో సాధారణ మావోయిస్టులతోపాటు పార్టీ అగ్ర నేతలైన హిడ్మా, దేవా, కేశవ్, సహేవ్ వంటి వారిని టార్గెట్గా చేసుకుని భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహిస్తు న్నట్టు తెలుస్తోంది. నాలుగు రోజులుగా అడవుల్లోకి దూసుకు పోతున్న బలగాలు ఇవాళ కీలక పురోగతి సాధించినట్లు తెలుస్తోంది. తాజాగా తరువాయి మావోయిస్టు అగ్రనేతలు భద్రతా దళాల వల యంలో చిక్కుకుపోయినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. దీంతో కర్రిగుట్టల నుంచి ఏ క్షణంలోనైనా సంచలన సమాచారం వెలువడే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది

**కర్రేగుట్టలో కాల్పులు ఆపాలి....**

**పౌర హక్కుల సంఘాలు**

హన్మకొండలో పౌర హక్కుల సంఘాలు అత్యవసర సమావేశం నిర్వహించాయి. పోలీసులు వెంటనే కాల్పులను ఆపాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అయితే గతంలోనే కేంద్ర హెూంమంత్రి అమిత్ షా దేశంలో మావోయిస్టుల ఆనవాళ్లు కూడా లేకుండా చేస్తానని తేల్చి చెప్పగా.. తాజాగా జరుగు తున్న ఎన్ కౌంటర్లు తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. మవోయిస్టు నేతలు శాంతి చర్చలకు సానుకూలంగా ఉన్నప్పటికీ ఎన్ కౌంటర్లు చేయడంపై తీవ్రస్థాయిలోకర్రిగుట్టల్లో భారీ ఎన్ కౌంటర్ వార్తల నేపథ్యంలో విమర్శలు వస్తున్నాయి

## బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు

### తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదు

### సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు వ్యాఖ్య



**వరంగల్,ఏప్రిల్26:**

బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు.. తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తెలంగాణ ప్రజల పక్షంలోనే బీఆర్ఎస్ ఉంటుంది అని హరీష్ రావు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా చేరుకున్న మాజీమంత్రి హరీష్ రావు కి బీఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభా ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పరిశీలించారు. సభకు వచ్చే కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఇక, హరీష్ రావు మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో అతి పెద్ద సభకు వేదిక నిలిచింది.. ఇప్పటికి సభ ఏర్పాట్లు- పూర్తయ్యాయి.. ఇప్పటికే జనం సభకి తరలి వస్తున్నారు.. మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఒక్క పథకం ఇవ్వడం లేదని హరీష్ రావు ఆరోపించారు. వాళ్ళు చెప్పిన పథకాలు ఇవ్వక పోయినా.. గతంలో ఉన్న పథకాలు అమలు చేయడం లేదన్నారు. శృతి లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ఆదాయం తగ్గిపోయింది..

# గులాబీమయమైన ఓరుగల్లు..

## రజతోత్సవ సభకు సిద్ధమైన ఎల్కతుర్తి

### భారీగా ఏర్పాట్లు చేసిన బిఆర్ఎస్ శ్రేణులు



**వరంగల్,ఏప్రిల్26:** వరంగల్ నగరం గులబీమయంగా మారింది.ఎక్కడ చూసినా గులాబీ జెండాలు రెపరెపలాడుతున్నాయి. ఉద్యమ పార్టీగా ఆవిర్భవించి.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 14 ఏళ్ల పాటు- సుదీర్ఘంగా పోరాటం చేసి.. ఎన్ని అవమానాలు ఎదురైనా.. ఉద్యమమే ఊపిరిగా.. రాష్ట్రాన్ని సాధించుకోవాలన్న కసితో పోరాడి చివరకు తెలంగాణ రాష్ట్ర సమితి అనుకున్నది సాధించింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27వ తేదీన కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించారు. ఈ గులాబీ పార్టీ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత.. వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఇక, 2022లో టీఆర్ఎస్‌ను కేసీఆర్.. భారత రాష్ట్ర సమితిగా మార్చారు. ప్రస్తుతం ప్రతిపక్ష హోదాలో ఉన్న ఈ కారు పార్టీ ఆవిర్భవించి 27 నాటికి 25 ఏళ్లు పూర్తి చేసుకుంటుంది. ఈ నేపథ్యంలో రజతోత్సవ సభను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ పార్టీ వరంగల్ వేదికగా భారీ బహిరంగ సభను నిర్వహిస్తోంది. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి మండలంలో ఆదివారం నిర్వహించబోతున్నారు. ఈ రజతోత్సవ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కారు పార్టీ.. తన బలం, బలగాన్ని అధికార పార్టీకి మాత్రమే కాకుండా దేశమంతా మరోసారి చూపించాడానికి సిద్ధమైంది. ఇందు కోసం 1,213 ఎకరాల విస్తీర్ణంలో సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మరో 154 ఎకరాల్లో ప్రధాన వేదికను సిద్ధం చేశారు. సుమారు 500 మంది ముఖ్య నేతలు కూర్చునేలా భారీ వేదికను తయారు చేశారు. అలాగే, వాహనాల పార్కింగ్ కోసం 1,059 ఎకరాల్లో విశాలమైన స్థలాన్ని బీఆర్ఎస్ పార్టీ కేటాయించింది. అలాగే, సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు- చేశారు. సుమారు 10 లక్షల వాటర్ బాటిల్స్, 16 లక్షల మజ్జిగ ప్యాకెట్లు-, 6 అంబులెన్స్‌లు, 12 వైద్య శిబిరాలు, 1,200 తాత్కాలిక మరుగుదొడ్లను కూడా ఏర్పాటు- చేశారు. ఇక, పార్కింగ్ కోసం 2,000 మంది వాలంటీ-ర్లు నిరంతరం విధులు నిర్వహించనున్నారు. అంతేకాదు.. విద్యుత్ సమస్య రాకుండా 250 జనరేటర్లను ఏర్పాటు- చేశారు. ఇక, ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలి రానున్నారని పార్టీ నేతలు తెలియజేస్తున్నారు. అందుకు తగ్గట్టు-గానే.. 3000 ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకుంది. ఈ బస్సులే కాకుండా.. డీసీఎంలు, ట్రాక్టర్లు, కార్లు, వ్యాన్లు ఇలా వేల సంఖ్యలో ప్రైవేట్ ట్రావెల్స్‌లతో జనాలను వరంగల్ సభకు తరలించనున్నారు.అయితే, చాలా రోజులుగా ఫామ్ హౌస్ కే పరిమితమైన గులాబీ దళపతి కేసీఆర్ చేయబోయే ప్రసంగం గురించి రాష్ట్ర ప్రజలు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలన, పథకాల అమలు, కాంగ్రెస్ నేతల విమర్శలు ఇలా అన్నింటిపై ఆయన ఎలా రియాక్ట్ అవుతారోనని అందరు ఎదురు చూస్తున్నారు. రాబోయే ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేసేలా, భవిష్యత్తులో పార్టీ అనుసరించాల్సిన ప్రణాళికలను కూడా ఇదే వేదిక నుంచి కేసీఆర్ వివరించే అవకాశం ఉందని సమాచారం.

## వరంగల్ సభకు 25 అంబాసిడర్ కార్లతో ర్యాలీ

### జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్,ఏప్రిల్26:** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల నేపథ్యంలో శేరిలింగంపల్లి నుండి వరంగల్ ఎల్కతుర్తికి 25 అంబాసిడర్ కార్లు బయల్దేరాయి. ఈ అంబాసిడర్ కార్ల శ్రేణిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం బంజారాహిల్స్‌లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో జరిగింది. బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా, వినూత్నంగా 25 అంబాసిడర్ కార్లను గులాబీ రంగుతో ఆకర్షణీయంగా ఏర్పాటు- చేసిన శేరిలింగంపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రవి యాదవ్‌ను ఎమ్మెల్సీ కవిత అభినందించారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తు అయినటు- వంటి అంబాసిడర్ కారును గులాబీమయం చేసి.. 25 కార్లతో ఎల్కతుర్తి సభా ప్రాంగణానికి బయలుదేరిన రవి యాదవ్‌కు కవిత శు భాకాంక్షలు తెలియజేశారు.

# తేనె తెట్టను కదుపుతున్న సర్కార్

### - నిరుద్యోగుల ఆగ్రహానికి గురవబోతుందా ? - గత ప్రభుత్వం చేసిన తప్పే మళ్ళీ చేయబోతుందా...



**తొవ్వ, డెస్క్. ఏప్రిల్ 26**

రేవంత్ ప్రభుత్వం మరోసారి ఇరుకున పడనుందా అంటే అవుననే సమాచారం తెలుస్తుంది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల విషయంలో ప్రత్యేక కార్పొరేషన్ ఎర్పాటు చేసిన నిరుద్యోగుల ఆగ్రహానికి కారణం అవబోతుందా అంటే అవుననే చెప్పాలి. ఎటువంటి రూల్ ఆఫ్ రిజర్వేషన్ మెరిట్ ఆధారంగా నియమించబడని ఉద్యోగులను కార్పొరేషన్ ఎర్పాటు చేసి జీతాలు చెల్లిస్తమంటే 2 లక్షలు కూడా లేని వారి కోసం గత పదేళ్లుగా కోచింగ్ సెంటర్ లలో తిని తినక ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న 50 లక్షల మందికి అన్యాయం చేసినట్లు అవుతుంది.ఖాళీలు భర్తీ కావాలంటే వీరి స్థానంలో రెగ్యులర్ ఉద్యోగాల నియామకానికి నోటిఫికేషన్ జారీ చేయాలి. కానీ వారిని కార్పొరేషన్ ఎంప్లాయిస్ గా గుర్తించి నిరుద్యోగుల ఆశలకి నీళ్ళు చల్లినట్లు చెస్తే సర్కార్కి కొత్త తలనొప్పి గా మారే అవకాశం ఉంది. ఇదే జరిగితే తెలంగాణ ప్రభుత్వం తేనె తెట్టాను కదిపి నిరుద్యోగుల కు దూరం జరిగే ప్రమాదం ఉంది. ఆంధ్ర ప్రదేశ్ లో జగన్ మోహన్ రెడ్డి చేసిన తప్పిదమే నేడు తెలంగాణ ప్రభుత్వం చేయబోతోంది. దీంతోనే ఓక రకంగా జగన్ ప్రభుత్వాన్ని యువత మట్టి కార్పించారు అని మేధావులు విశ్లేషిస్తున్నారు. న్యాయ పరమైన ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇటు నిరుద్యోగుల ఆగ్రహానికి గురవుతూ, ఒక పక్క ఆర్థిక లేమీ తో సతమతమవుతున్న రేవంత్ సర్కార్ కి ఇది పెను ప్రమాదం గా మారే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పుడు తెలంగాణా లో గ్రూప్ 1 వివాదం రోజూ రోజుకి మరింత రాజుకుంటుంటే ఇప్పుడు ఈ విధానం తో మరింత ఇబ్బందులు పడే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సరిగ్గా హ్యాండిల్ చేయలేక పోతే మరిన్ని ప్రమాదాలు కొని తెచ్చుకొని అధికారానికి దూరంగా వెళ్ళే ప్రమాదం ఏర్పడుతుంది. కాచుకు కూర్చున్న ప్రతిపక్షాల చేతికి మారో ఆయుధం ఇచ్చినట్టు అవుతుంది. నిరుద్యోగుల ను రెచ్చగొట్టి ఉద్యమం ఉధృతం చేసే అవకాశం ఉంటుంది. అనవసరంగా సెన్సిటివ్ ఇష్యూ నీ గెలికి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న రేవంత్ సర్కార్ మరో వివాదం లోకి దూరి అభాసు పాలు కాబోతదా? లేదా అనేది వేచి చూడాలి.



## శివాలయం ధ్వంసం చేస్తే స్పందించరా..

### మదర్సాలో పిల్లల దాడిపై చర్యలేవీ

### డిజిపిని కలిసి చర్చించిన ఎంపి రఘునందన్

**హైదరాబాద్,ఏప్రిల్26** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో శివాలయం ధ్వంసం చేసినా పోలీసులు సకాలంలో స్పందించలేదని మెదక్ ఎంపీ రఘునందన్ తెలిపారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ జితేందర్ రెడ్డితో ఘునందన్ రావు భేటీ- అయ్యారు. ఘటన మధ్యాహ్నం జరిగితే రాత్రి దాకా పోలీసులు రాలేదు.. కేవలం హిందువుల మీద 4 ఎఫ్ఐఆర్లు పెట్టారు.. నాలుగు పేర్లు రాసి ఆదర్స్ అని రాసి బీజేపీ, హిందూ కార్యకర్తలను ఇష్టం వచ్చినట్టు- అరెస్ట్ చేస్తున్నారు.. పక్కన ఉన్న మదర్సాలోని పిల్లలను కూడా హిందువులే పోలీసులకు అప్పజెప్పారు.. ఇప్పటికే 19 మంది జైలుకు పోయారు.. ఇంకా అరెస్ట్ చేస్తూనే ఉన్నారు.. సీసీ కెమెరాలు బాగున్నాయి.. కమాండ్ కంట్రోల్ ఉందని పోలీసులు.. రాత్రి దాకా ఎందుకు స్పందించలేదు అని డీజీపీని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. అయితే, అక్కడ మదర్సలోఉన్న పిల్లలు ఈ దేశం పిల్లలు అని మీ ఎస్పీ చెప్పగలరా అని ఎంపీ రఘునందన్ రావు అడిగారు. టోపీ పెట్టుకుంటే మనోడు అని కాపాడుతున్నారు.. అక్కడ మదర్సలో ఉండే 12 ఏండ్లలోపు పిల్లలకు హిందూ సమాజంపై ద్వేషం ఎందుకు..నేర్పుతున్నారని ప్రశ్నించారు.

అక్కడ విగ్రహం పగిలిన తర్వాత మదర్స పిల్లలు లోపలికి పోయి వచ్చిన వీడియోలు ఎందుకు బయటకు రావు అని మండిపడ్డారు. రామాలయం జాగాలో మదర్స ఎట్లా వచ్చింది కలెక్టర్.. ఆ మదర్సలో ఉన్నోళ్లు ఏ దేశం వాళ్ళో చెప్పండి అని డిమాండ్ చేశారు. శివనగర్, సదాశివ పేటలో ఉన్నట్టు వంటి మదర్సలో ఉన్నోళ్లు ఏ దేశం వాళ్ళు అని అడిగారు. దీంతో పాటు- రాష్ట్రంలో ఉన్న ప్రతీ మదర్సలోని వారందరూ ఏ రాష్ట్రం, ఏ దేశం వాళ్ళు.. వారికి ఏం నేర్పిస్తున్నారో సీఎస్, డీజీపీ చూడాలన్నారు.

ఇక, ముత్యాలమ్మ దేవాలయం సంఘటన తర్వాత మీ ఇం- టె-లిజెన్స్ ఎందుకు వైఫల్యం చెందింది.. అక్కడ ఏం జరిగిందని గుమిగూడిన అందరినీ రిమాండ్ చేయడం ఎంత వరకు కరెక్ట్ అని రఘునందన్ రావు పేర్కొన్నారు.

# మండలంలో ప్రజా సమస్యలు,మట్టి,ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలి

## -కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన ప్రెస్ క్లబ్ సభ్యులు

**బయ్యారం,తోవ్వ,ఏప్రిల్ 26.**



మండలంలో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో మండల ప్రజలు పడుతున్న అవస్థలను అలాగే మండల ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యల గురించి అలాగే ప్రభుత్వం ఇసుక,మట్టి అక్రమ రవాణా మాఫియాను ఆపడానికి ప్రత్యేక కార్యచరణ తీసుకున్న నేపథ్యంలో బయ్యారం,గార్ల,కొరవి సరిహద్దు మండలాల్లో ప్రవహిస్తున్న పాకాల వాగులో ఇసుక అక్రమ రవాణ పై ప్రత్యేకించి బయ్యారం మండలం లో జరుగుతున్న ఇసుక, మట్టి అక్రమ రవాణా కు సంబంధిత శాఖల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా చోరీ జరుగుతున్న వాటిపై ప్రెస్ క్లబ్ నమ్మదగిన సమాచారం ప్రకారం ఆయా ప్రాంతాలను పరిశీలించి నిఘా వేసి సంబంధిత శాఖ అధికారులకు జరుగుతున్న అక్రమాలపై సమాచారం ఇచ్చి, ఈ అక్రమాలను నిలువరించడానికి మీడియా పరంగా ప్రభుత్వ సొమ్ము వృధా కాకూడదనే ఉద్దేశంతో వార్త కథనాలు రాస్తే కొంతమంది పనిగట్టుకొని మీడియా ముసుగులో ఈ కథనాలు రాసిన వారిపై సోషల్ మీడియా లో వాస్తవాలను పక్కనపెట్టి వారికి అనుగుణంగా మండల ప్రజలను మభ్యపెట్టేలా పోస్టులు చేసి, లేని కుల ఉద్వేశాలను రెచ్చగొట్టి ప్రెస్ క్లబ్ సభ్యులపై ప్రత్యక్షంగా, పరోక్షంగా దాడులు చేసే ప్రయత్నం కొనసాగుతున్న నేపథ్యంలో గత నాలుగు రోజుల కాలంలో మండల పరిధిలో ఉన్న సోలెం వారి కుంటలో, మండల వ్యాప్తంగా ఉన్న చిన్న చెరువులలో, కుంటలలో మట్టిని జెసిబి యంత్రాలతో తరలిస్తూ క్యాష్ చేసుకుంటూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఉన్న సంఘటనలపై,గత నాలుగు రోజులుగా పలు పత్రికలలో కథనాలు వస్తున్నా, అధికారులు స్పందించడం లేదని బయ్యారం మండల కేంద్రంలో భూభారతి రెవెన్యూ అవగాహన సదస్సు సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న కోదండ రామ చంద్ర స్వామి ఫంక్షన్ హాలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కి బయ్యారం ప్రెస్ క్లబ్ (348/2021), అధ్యక్షుడు సంకపల్లి సుమన్ రెడ్డి, క్లబ్ సభ్యులు కలిసి వివరించి,ఫిర్యాదు చేశారు.దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, మండలంలో మట్టి,ఇసుక మాఫియా పై విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అధ్యక్షులు మీడియాకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పి సి డబ్ల్యూ రిపోర్టర్ కపిల్, దిశా రిపోర్టర్ ఇంద్రారెడ్డి,వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన చట్టం ద్వారా పకడ్బందీగా రెవెన్యూ రికార్డులు

**భూ భారతి చట్టం ద్వారా ఉచిత న్యాయ సేవలు, క్షేత్రస్థాయిలో నిరుపేదలకు అండగా నూతన చట్టం**

**-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న పేదల ప్రభుత్వం**

**సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శం**

**ప్రతి భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక నూతన భూభారతి చట్టం**

**ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళి అర్పించిన రెవెన్యూ సదస్సు**

**-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**




**బయ్యారం,తోవ్వ,ఏప్రిల్ 26.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పథకం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం - 25, అవగాహన సదస్సు శనివారం బయ్యారం మండల కేంద్రం శ్రీ కోదండ రామచంద్ర స్వామి కళ్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి,చదివి రైతులకు భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం- 2025 పై అవహన కల్పించారు, -జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత విప్లవాత్మకమైన పారదర్శకంగా వేగంగా ప్రతి భూ సమస్యలకు పరిష్కారం కోసం నూతన భూభారతి చట్టం ప్రవేశపెట్టిందని,రైతులకు నిరుపేదలకు ఎలాంటి భూ సమస్యల రాకుండా ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఉచిత న్యాయ సేవలు, సమస్య ఉన్నచోటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి భూ సమస్యను ఎమ్మార్వో స్థాయి నుండి రెవిన్యూ డివిజన్ అధికారి కలెక్టర్ తదితర స్థాయిలలో వారికి కేటాయించిన సమయాలలో భూ సమస్యను పరిష్కరించడం కోసం ఈ చట్టం ప్రత్యేకత అన్నారు.గత చట్టంలో రెవెన్యూ అధికారులకు ఎలాంటి సహాయం చేసే అధికారాలు లేక అనేకమంది సివిల్ కోర్టును ఆశ్రయించలేకపోయారు.ఇప్పుడు ఆ సమస్య లేదు అన్నారు.దరఖాస్తులను పరిశీలించి ఇరు వర్గాల వారికి నేరుగా నోటీసులు జారీ చేసి బహిరంగ విచారణ చేసి సమస్యను పరిష్కరించడం జరుగుతుంది అన్నారు,అప్పీల్ చేసే ఆప్షన్ ఈ నూతన చట్టంలో ఉందని అన్నారు.తద్వారా అన్యాయం జరిగిన రైతుకు న్యాయం జరిగేందుకు కృషి చేయొచ్చు అన్నారు.రానున్న రోజుల్లో గ్రామ పాలన అధికారి సర్వేయర్ల నియమించి క్షేత్రస్థాయిలో రెవెన్యూ రికార్డుల నిర్వహణ భద్రంగా ఉండటం జరుగుతుందని పారదర్శకంగా వేగంగా సేవల అందుతాయన్నారు.-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరి అభ్యున్నతి కోసం కృషి చేస్తూ దేశానికె ఆదర్శంగా నిలిచింది అన్నారు.గత ధరణి కాలంలో పేద రైతులు నిజమైన లబ్ధిదారులు అనేక ఇబ్బందులకు పడ్డారన్నారు. ప్రస్తుతం భూభారతి నూతన చట్టం ద్వారా రైతుకు నిజమైన లబ్ధిదారులకు వెంటనే క్షేత్రస్థాయిలో వారికి కేటాయించిన సమయాలలో సమస్య పరిష్కరించి భూమిని అప్పగించడం జరుగుతుం దన్నారు.గతంలో సాదా బైనామా అప్లై చేసు కున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ రూల్స్ భూభారతి చట్టం ప్రకారం రికార్డుల నిర్వహణ చేయడం జరుగుతుంది అన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టి పేదవాడి కి కడుపునిండా అన్నం తినే విధంగా చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు,మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం,గ్యాస్ పంపిణీ,స్వయం సహాయక ఆర్థిక అభివృద్ధి, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగులైన యువతి యువకులకు ఉపాధి కల్పన భరోసా కల్పించడం జరుగుతుంది అన్నారు.రైతు రుణమాఫీ,రైతు భరోసా బోనస్,రైతు సంక్షేమం కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికా ప్రకారం ముందుకు సాగుతుందన్నారు, (6) గ్యారంటీలు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె .వీరబ్రహ్మాచారి మాట్లాడుతూ గత ధరణి పోర్టల్ సమయంలో రెవెన్యూ అధికారులకు చిన్న సమస్యల పరిష్కారం అధికారం కూడా లేకుండా ఉండేదని పేద రైతులు సివిల్ కోర్టుకు పోలేక ఉండిపోయారని,ప్రస్తుతం భూభారతి చట్టం ద్వారా వారసత్వ భూముల పంపిణీ,గెట్టు పంచాయితీలు, తదితర భూ సమస్యలు లేకుండా క్షేత్రస్థాయిలో పరిష్కరించడం కోసం ఈ పోర్టల్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు,ఏజెన్సీ చట్టాలకు లోబడి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.ఈ రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల,ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి,ఏడీఏ ఏ.శ్రీనివాస్ రావు, డిపిఓ హరిప్రసాద్,స్థానిక తహసిల్దార్ బి.విజయ,ఎంపిడిఓ విజయలక్ష్మి,ఏఓ రాంజీ, పిఏసీఎస్సీ చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి,చంద్ర రెడ్డి,వెంకటపతి ,వీరస్వామి, చెరుకుపల్లి నర్సయ్య, నాగమణి,సంబంధిత అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# మేడే ఉత్సవాలును జయప్రదం చేయండి : సిఐటియు

**యాదాద్రి జిల్లా :వలిగొండ: తోవ్వ ప్రతినిధి: ఏప్రిల్ 26**



ప్రపంచ కార్మిక దినోత్సవం, కార్మికుల యొక్క పండుగ మే ఒకటవ తేదీ మే డే ను ఘనంగా జరుపుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం రోజున వలిగొండ వ్యవసాయ మార్కెట్ కేంద్రంలో సిఐటియు వలిగొండ మండల జనరల్ బాడీ సమావేశం కొండ నరసింహ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాండు మాట్లాడుతూ కార్మికులు కర్షకులు రోజుకు 12 గంటల పని విధానం వద్దని తన ప్రాణాలు బలి ఇచ్చి 8 గంటల పని విధానాన్ని సాధించుకున్న రోజు మే డే రోజు అని అన్నారు. అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని వక్రీకరిస్తూకార్మికుల చేత మెట్టి చేయిస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్ట సవరణలు తీసుకువచ్చి సంఘం పెట్టుకునే హక్కు లేకుండా, కార్మికులకు పనికి తగ్గ వేతనం అడిగే దానికి వీలు లేకుండా నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చి కార్మికుల గొంతు నొక్కి పడుతున్నాయని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న పని గంటల విధానాన్ని రద్దు చేయడం ప్రభుత్వానికి సిగ్గుచేటని విమర్శించారు బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ల ను, తీసుకోవచ్చా చట్ట సవరణలు రద్దు చేసేం తవరకు కార్మికులు పోరా టాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలను గ్రామ గ్రామాన పట్టణ కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిర్వహించాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి రాధారపు మల్లేశం హమాలీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జన్ని జంగయ్య, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి ఎల్లమయ్య, మండల కార్యదర్శి రాములు వ్యవసాయం మార్కెట్ హమాలి కార్మిక సంఘం నాయకులునరసింహ, వ లయ్య, సిఐటియు మండల నాయకులు రాములు, సత్తయ్య, అంజయ్య, జనార్ధ న్, మల్లేశం, వెంకటేశం, ఎల్లయ్య, వీరస్వామి, రాములు, రేణుక, కృష్ణవేణి, లక్ష్మమ్మతదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లలో ఆదివాసీలకు అన్యాయం జరిగిందని ఎమ్ పిడీఓకి వినతిపత్రం అందజేత

## -తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ

**బయ్యారం,తోవ్వ,ఏప్రిల్ 26.**



బయ్యారం మండలంలో కచనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్లల్లో స్థానికులకు కాకుండా ఎక్కడినుంచో వచ్చిన కొనిచర్ల మందాకిని, తూరుపాటి ఈశ్వరి,వీళ్లు ఇద్దరు కచనపల్లికి వలస వచ్చిన వాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించారని మండల ఎమ్ పి డీ ఓ విజయ లక్ష్మి కి తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ వినతి పత్రం అందించారు.వలసవచ్చిన వాళ్లకు ఇండ్లు ఇవ్వడం మూలాన 5వ షెడ్యూల్ లో నివసిస్తున్న ఆదివాసులకు అన్యాయం జరుగుతుందనీ ఐదో షెడ్యూల్ భూభాగంలో నివసించే ఆదివాసులకే ఇండ్లు ఇవ్వాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ డిమాండ్ చేశారు.ఏలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా నీస్పాక్షపాతంగా ఇందిరమ్మ ఇండ్లను బయ్యారం మండలం మొత్తం ఇవ్వాలని బయ్యారం మండల కమిటీ తుడుం దెబ్బ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో ఏప అశోక్,హరీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్ట పడితేనే పదవులు వస్తాయి

**-మండల బిజెపి ప్రబారి విమల్ జైన్**

**బిజెపి మండల ప్రభారి ఆధ్వర్యంలో సన్నహాక సమావేశం**

**బయ్యారం,తోవ్వ,ఏప్రిల్ 26.**



పార్టీ కోసం కష్ట పడితేనే ఏ పార్టీలో నైనా పదవులు వస్తాయని బిజెపి మండల ప్రభారి విమల్ జైన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తుమ్మల శ్రీనివాస్ ఆవరణలో బిజెపి ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం మండల బిజెపి అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కమిటీ ఎన్నిక సన్నాక ప్రభారి విమల్ జైన్ పాల్గొని మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యల పై పోరాటాలు చేస్తూ మరో వైపు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకు వెళ్లిన కార్యకర్తనే పార్టీ ముఖ్య కార్యకర్త గా గుర్తించటం జరుగుతుందని తెలిపారు. ఆయా గ్రామాలలో, మండలంలో మంచి పేరు సంపాదించుకొని ముందుకు వెళ్లడమే బిజెపి నాయకుడి లక్షణమని అన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ సూచన మేరకు మండల కమిటి లో ఖాళిగా ఉన్న పదవులు ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యాక్షులు, కార్యదర్శి, కోశాధికారి,పదవులకు ఒక్కొక్క పోస్టుకు 4 నుండి6 గురు పేర్లు సూచించి పేర్లను నమోదు చేసుకొని బిజెపి భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అధ్యక్షుడికి పంపుతున్నట్లు తెలిపారు.అదే విదంగా మండలంలో పలు గ్రామాల నుండి 25 మంది కార్యవర్గ సభ్యుల పేర్లతో లిస్టు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహబూబాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావు,జిల్లా కార్య వర్గ సభ్యులు మోకాళ్ళ విశ్వేశ్వర రావు,కురియాల చంద్రయ్య,దాసరి క్రాంతి, ఇల్లందు మండల ప్రబారీ అక్షయ్ రవి రాథోడ్, వన్నం రామారావు,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట,గంధంపల్లిలో ఘనంగా బొడ్రాయి పండుగ వార్షికోత్సవాలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే

**బయ్యారం,తోవ్వ,ఏప్రిల్ 26.**



బయ్యారం మండలం కొత్తపేట,గంధంపల్లి గ్రామంలో బొడ్రాయి దేవతలను ప్రతిష్ఠంచి ఒక సంవత్సరం పూర్తైన సందర్భంగా శనివారం గ్రామస్తులు బొడ్రాయి పండుగ వార్షిక ఉత్సవాలను నిర్వహించారు.ఈ ఉత్సవాలకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ముత్యాలమ్మ ఆలయాన్ని దర్శించుకున్నారు. బొడ్రాయి జలాభిషేకానికి గ్రామంలోని ఆడపడుచులు, మహిళలు పెద్ద ఎత్తున బొడ్రాయికి నైవేద్యాలు సమర్పించి జలాలతో అభిషేకం చేసి మొక్కులు తీర్చుకున్నారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ సకల దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని,గ్రామ దేవత ఆశీర్వాదంతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సంవృద్ధిగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# చలో వరంగల్ మహాసభ విజయవంతం చేయాలి

## బిఆర్ ఎస్ మంచాల మండల అధ్యక్షులు చీరాల రమేష్

**తొవ్వ,మంచాల, ఏప్రిల్ 26**



తెలంగాణ రజోత్సవ వేడుకలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని చలో వరంగల్ మహాసభ విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ మంచాల మండల పార్టీ అధ్యక్షులు చీరాల రమేష్ పిలుపినిచ్చారు. శనివారం తోవ్వ ప్రతినిధి తో మాట్లాడుతు నేడు జరగబోయే వరంగల్ సభని విజయవంతం పిలుపు నిచ్చారు నేడు ప్రతి గ్రామంలో ఎనిమిది గంటలకు జెండా ఆవిష్కరణ చేయాలని 9 గంటల వరకు ప్రతి గ్రామం నుండి బయలుదేరి రావలసిందిగా ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకోవలన్నారు పెద్ద మొత్తంలో గ్రామాలలో ఉన్న యువత మహిళా లోకాన్ని ఏకం చేసి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తెలియపరుస్తూ ప్రజలకు వివరించి గతంలో ఎలా ఉంది ఇప్పుడు ఎలా ఉంది అనే విషయాన్ని ప్రతి ఒక్కరికి వివరించాల్సిన అవసరం ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలని గ్రామాలలో పెద్ద ఎత్తున తరలిరావాలనే వారు తెలుపునిచ్చారు

# జిల్లా వైద్య అధికారిని కలిసిన టీజీవో అధికారుల సంఘం

**తోవ్వ మహబూబాబాద్.ఏప్రిల్ 26**




తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం నూతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భూక్య రవి రాథోడ్ ను మర్యాద పూర్వకం గా కలిసి శాలువా బొకేలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు మహ్మద్ రఫీ మాట్లాడుతూ జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖలోని గెజిటెడ్ అధికారులు అందరూ అంకితభావంతో పనిచేస్తారని వారి యొక్క సమస్యలు ఏమైనా ఉంటే మీ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలోని గెజిటెడ్ అధికారులు అందరూ వారి యొక్క సమస్యలను తమ దృష్టికి తీసుకొని వస్తే వాటిని సామరస్య పూర్వకమూగ పరిష్కరించేందుకు ముందు వరుసలో ఉంటామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం కార్యదర్శి కొప్పు ప్రసాద్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డిప్యూటీ పారామెడికల్ అధికారులు లవరం, వాల్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు

**యాదాద్రి జిల్లా: వలిగొండ: తొవ్వ ప్రతినిధి: ఏప్రిల్ 26**



కారు అదుపుతప్పి పల్టీ కొట్టిన ఘటనలో యువకునికి తీవ్ర గాయాలు అయిన ఘటన మండల పరిధిలోని నరసాపురం గ్రామ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా శెనిగపురం కు చెందిన భూక్యా సతీష్ (20) ఇంటినుండి కారులో హైదరాబాద్ కు వెళుతుండగా శనివారం నరసాపురం సమీపంలోని మూలమలువు వద్ద కారు అదుపు తప్పి కల్వర్టు పైనుండి గుంతలోపడి పల్టీలు కొట్టడంతో సతీష్ కారులోనుండి కింద పడిపోయాడు. కిందపడిపోయిన సతీష్ కు తీవ్ర గాయాలు అయ్యాయి.ప్రమాదాన్ని గమనించిన గ్రామస్తులు 108 కు సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన ఘటనా స్థలానికి వెళ్లి క్షతగాత్రున్ని వైద్యం నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు.

# రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుంది

## బిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే చాంద్

**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: ఏప్రిల్ 26**

ఎల్కతుర్తిలో జరగబోతున్న రజతోత్సవ సభ చరిత్రలో నిలిచి పోతుందనిఉద్యమ పార్టీగా మొదలైన బీఆర్ఎస్ ప్రస్థానం రాజకీయ పార్టీగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేసిందనిబీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ ప్రజల ఇబ్బందులను చూసి ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడి తెలంగాణాను సాధించారని,రజతోత్సవ సభ తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ పతనం ప్రారంభమవు తుందని బియరీ జిల్లా నాయకులు ఎస్కె చాంద్ శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలన్నీ బోగస్ అని తేలిపోయిందని,పార్టీలకు అతీతంగా సభకు వచ్చేందుకు ప్రజలు కదం తొక్కుతున్నారని దాన్ని కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేక పోతున్నారు.ఎల్కతుర్తిలో సభలో కేసీఆర్ మాటలు వినేందుకు యావత్ తెలంగాణ ప్రజలు



స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్దంగా ఉన్నారని ప్రజలకు భయపడి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదు.కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి.రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ పాలన రావాలని కోరుకుంటున్నారు.రాబోయే రోజుల్లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ విజయం తథ్యంమని ఈ వరంగల్ సభలో తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తారనిరెండు పర్యాయాలు సీఎంగా ఉన్న కేసీఆర్ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపాడనీ మండల కేంద్రం నుండి అన్ని గ్రామాలలోని పార్టీ శ్రేణులు అందరూ భారీ ఎత్తున వరంగల్ సభను విజయవంతం చేయాలని టిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే చాంద్ కోరారు

# బిస్మార్ట్ యాదాద్రి జిల్లా కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా చిట్టిబాబు ఏకగ్రీవంగా ఎన్నిక



**యాదాద్రి జిల్లా: రామన్నపేట తోవ్వ ప్రతినిధి: ఏప్రిల్ 26**

బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లాలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడాల జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వివెర హెూటల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మరియు బి స్మార్ట్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపతి శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి, కోశాధికారి జె. శ్రీనివాసరావు హాజరయ్యారు అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా బి – స్మార్ట్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా మిర్యాల దుర్గాప్రసాద్,ప్రధాన కార్యదర్శిగా డోన్ బోస్కో హైస్కూల్ ప్రిన్సిపాల్ పీజీవి చిట్టి బాబు, కోశాధికారిగా ప్రభాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బసవ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా కోణార్క్ రావు నియమితులయ్యారు.ఈ కార్యక్రమంలో డోన్ బోస్కో హైస్కూల్, రామన్నపేట ప్రధానోపాధ్యాయులు పి జనార్ధన రావు, స్కూల్ టీచర్స్ సయ్యద్ ఖదీర్, హీన, విజయలక్ష్మి,మను,నవీన్,సౌమ్య , అనిల్, హష్మత్, శ్రీకాంత్, జోజప్ప, సునీత, మహా లక్ష్మి, మాధవి, రోశనారా, రేష్మ,జూవేరియా , సంతోష, లింగస్వామి, శ్రీరాం, నర్సయ్య పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు వెంటనే వేయాలి

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్



**తొవ్వ, దంతాలపల్లి ఏప్రిల్. 26**

కొనుగోలు కేంద్రాలలో దాన్యం కాంటాలు వెంటనే చేపట్టాలని రోజుల తరబడి కాంటాలు పెట్టకుండా. తేమ పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే దాన్యం కాంటలు వేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు.డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ఊడుగుల లింగన్న దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్రయాకన్న లు........ డిమాండ్ .చేశారు .ఆనకాలం సీజలొ. 50% మంది రైతులకు. ఇప్పటికీ 500 బోనస్ ప్రభుత్వం వేస్తామన్న బోనస్ ఇప్పటికీ రాలేదు యసంగి సీజన్ కైనా పడేవిధంగా చూడాల రైతులకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని.. కనీసం మద్దతు ధర కల్పించాలని అదేవిధంగా ఎం ఎస్ పి. వర్తింపజేయాలని. చెప్పి కొనుగోలు కేంద్రాల పరిశీలనలో భాగంగా ఈరోజు దంతాలపల్లి మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాలను న్యూడెమోక్రసీ బృందం ఆధ్వర్యంలో పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ లింగన్న. దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర .యాకన్నలు. మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో దాన్యం భారీగా వస్తుండడంతో కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు నిదానంగా జరుగుతున్నాయి ఎండ తీవ్రంగా ఉండడంతో కొనుగోలు కేంద్రాల్లో సరైన వస్తువులు లేక వడదెబ్బతో రైతులు మరణిస్తున్నారు కొనుగోలు కేంద్రాల వద్ద టెంటు మంచినీటి సౌకర్యం మజ్జిగ లాంటి వసతులు కల్పించాలని కాంటాలు ఒకటి రెండు కాకుండా నాలుగు ఐదు కాంటాల ను ఏర్పాటు చేసి కాంటాలను వెంటనే వేసి రైతులను ఆదుకోవాలని ధాన్యం తరలించడానికి లారీలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్..చేశారు . ఈ కార్యక్రమంలో. ఐ ఎఫ్ టి యు డివిజన్ కార్యదర్శి ఎస్ కె. సాజన్. ప్రదీప్ రెడ్డి. దాసరి యాకన్న మాసిరెడ్డి వెంకటరెడ్డి కందుకూరి ఉప్పలయ్య శ్రీను జాటోతు సర్వం మందటి సత్యనారాయణ రెడ్డి బండి జ్యోతి లింగన్న శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ ఉగ్రదాడిని నిరసిస్తూ

# సిపిఎం కొవ్వత్తుల ప్రదర్శన



**ాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: ఏప్రిల్ 26**

కాశ్మీర్ పహాలగన్ లో యాత్రికులపై జరిగిన ఉగ్రవాద దాడిని నిరసిస్తూ మునిపంపులలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో అమరులకు నివాళులర్పిస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ కాశ్మీర్ లో భారతీయులపై కాల్పులు జరిపి ఉగ్రదాడి జరిపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని.మతం పేరుతో మారణహెూమం చేస్తున్న ఉగ్రవాదాన్ని దేశ ప్రజలంతా సంఘటితంగా తిప్పి కొట్టాలని అన్నారు.దాడిపై సమగ్ర విచారణ జరపాలని అన్నారు.దేశ భద్రతను కట్టుదిట్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యుడు తొలుపునూరి శ్రీనివాస్,జంపాల అండాలు ల్,శాఖ కార్యదర్శి నోముల రమేష్, నాయకులు బూడిద బిక్షం,పులిపలుపుల నాగార్జున,కుక్కడుపు స్వామీ, అప్పం సురేందర్, శిరీషాల యాదగిరి, జోగుల ధనలక్ష్మి,తాళ్లపల్లి హేమలత, ఎడ్ల ధనమ్మ, బొడ్డుపల్లి సంధ్య,పోగుల ఉపేందర్,బత్తిని సందీప్,బూడిద మధు, పల్లె బాలకృష్ణ, మేకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు

## డివిజనల్ అటవీ అధికారి వై.వి. నరసింహారావు

**అల్లూరి జిల్లా, చింతపల్లి, ఏప్రిల్ 26:**



మండల పరిధిలోని అటవీ ప్రాంతాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు డివిజనల్ అటవీశాఖ అధికారి వై.వి. నరసింహారావు తెలిపారు. మండల కేంద్రంలో జరుగుతున్న ముత్యాలమ్మ జాతర నేపథ్యంలో విలువైన అటవీ సంపదను అక్రమార్కుల నుండి రక్షించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సిగినాపల్లి, గుర్రాలగొంది తదితర ప్రాంతాల్లో నిక్షిప్తమైన రంగురాళ్ల క్వారీల వద్ద అక్రమ తవ్వకాలను అరికట్టేందుకు ముమ్మరమైన చర్యలు చేపట్టామని వివరించారు. మండలంలోని టేకు ప్లాంటేషన్లు మరియు విలువైన అటవీ ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించేందుకు స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలతో పాటు ప్రత్యేక సిబ్బందిని నియమించామని చెప్పారు. అటవీ సంపద సంరక్షణలో భాగస్వాములుగా ప్రజలు కూడా తమ వంతు బాధ్యతను చాటుకోవాలని నరసింహారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అటవీ అక్రమ కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అటవీ సెక్షన్ ఆఫీసర్ ఎం. సింహాచలం, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కె. విశ్వనాథం, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఓరుగల్లు సభకుఊర్లు కదలాలే

## బారాస రథసారధి బాపు కేసీఆర్ మాటలు వినాలె

## బారాస నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి



**తొవ్వ, నెల్లికుదురు, ఏప్రిల్ 26**

పోరుగడ్డ ఓరుగల్లు లో నిర్వహించే బారాస రజితోత్సవ సభకు నియోజకవర్గంలోని ఊర్లు కదలాలని తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి బాపు కేసీఆర్ మాటలు వినాలని మహబూబాబాద్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడుతూ 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం స్కీంలను మరిచి స్కాములు చేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ నేతలు నేటికీ 100% రుణమాఫీ, రైతు భరోసా కాలేదని ఎద్దేవ చేశారు. ప్రభుత్వంలోని మంత్రులు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉన్నారన్నారు. కెసిఆర్ సీఎంగా ఉన్న కాలంలో, సీఎం రిలీఫ్ ఫండ్ సకాలంలో అందేదన్నారు. నేడు వాటి కాలపరిమితి పూర్తయిన తర్వాత అందిస్తే లబ్ధిదారులు నానాయాతులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేపు జరగబోయే సభలో కెసిఆర్ నేతలకు కార్యకర్తలకు దిశా దశ నిర్దేశం చేయనున్నారని అందుకే కార్యకర్తలు సైనికులు లాగా పనిచేసి సభను విజయవంతం చేయాలన్నారు. సభకు అన్ని ఏర్పాట్లు జరిగాయని మండలంలోని కార్యకర్తలు సకాలంలో చేరుకొని ముందు వరుసలో ఉండాలన్నారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొజ్జా నాయక్, మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు బత్తిని అనిల్ గౌడ్, మాజీ సర్పంచ్ బానోతు భీముడు, ఉద్యమ నేత సీనియర్ నాయకులు ఆకుల జగ్గయ్య యాదవ్, పట్టణ అధ్యక్షులు గౌట్టిముక్కుల ఆదిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు గడ్డల రాము, మాజీ మార్కెట్ డైరెక్టర్ గుగులోతు రవి నాయక్, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు సీనియర్ నేతలు తదితరులున్నారు.

# వెంకటేశ్వర స్టోన్ క్రషర్ పై చర్యలు తీసుకోవడంలో మైనింగ్ శాఖ నిర్లక్ష్యం

## బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మదన్ లాల్

## ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేసిన గిరిజన నేతలు

## బాంబుల మోతతో భయాందోళనలో తండావాసులు



**తొవ్వ, నెల్లికుదురు, ఏప్రిల్ 26**

మండలంలోని నల్లగుట్ట తండా వద్ద అక్రమంగా అనుమతులు పొంది నిర్వహిస్తున్న వెంకటేశ్వర స్టోన్ క్రషర్ పై చర్యలు తీసుకోవడంలో మైనింగ్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపీటీసీ గుగులోతు మదన్ లాల్ అధికారుల తీరుపై మండిపడ్డారు. శనివారం మండల కేంద్రంలోని స్టోన్ క్రషర్ వద్ద నల్లగుట్ట తండా మాజీ సర్పంచ్ బానోతు భీముడు, తోపాటు తండా వాసులతో కలిసి ఆయన మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉన్నఆ పార్టీ నేతలకు కొమ్ముకాస్తూ ఎన్నో ఏళ్లుగా స్టోన్ క్రషర్ నిర్వహిస్తున్నారని బాంబుల పేలుళ్లు జరిగిన ప్రతిసారి ఫిర్యాదులు చేస్తున్న అధికారులు ముడుపులకు లొంగి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్టోన్ క్రషర్ ను సీజ్ చేయాలని అందుకు చొరవ చూపాలని హితవు పలికారు. రాత్రింబవళ్లు పేలుళ్లు జరుగుతుండడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గిరిజనులు నిద్రిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి క్రషర్ అనుమతులు రద్దు పరచి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనట్లయితే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గుగులోతు కళ్యాణ్ నాయక్, గ్రామస్తులు హచ్చు నాయక్, శ్రీను నాయక్ మంగు నాయక్ ,శ్రీను, రమేష్ నాయక్ తండావాసులు తదితరులు ఉన్నారు.

# నూతన చట్టం ద్వారా పకడ్బందీగా రెవెన్యూ రికార్డులు

- భూ భారతి చట్టం ద్వారా ఉచిత న్యాయ సేవలు, క్షేత్రస్థాయిలో నిరుపేదలకు అండగా నూతన చట్టం
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్
- దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న పేదల ప్రభుత్వం
- సన్న బియ్యం పథకం దేశానికె ఆదర్శం
- ప్రతి భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక నూతన భూభారతి చట్టం
- ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళి అర్పించిన రెవెన్యూ సదస్సు
- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**తొవ్వ, గార్ల ఏప్రిల్26**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పథకం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం – 25, అవగాహన సదస్సు శనివారం గార్ల ఏవిఆర్ ఫంక్షన్ హాల్లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం– 2025 పై అవహన కల్పించారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత విప్లవాత్మకమైన పారదర్శకంగా వేగంగా ప్రతి భూ సమస్యలకు పరిష్కారం కోసం నూతన భూభారతి చట్టం ప్రవేశపెట్టిందని, రైతులకు నిరుపేదలకు ఎలాంటి భూ సమస్యల రాకుండా ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఉచిత న్యాయ సేవలు, సమస్య ఉన్నచోటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి భూ సమస్యను ఎమ్మార్వో స్థాయి నుండి రెవిన్యూ డివిజన్ అధికారి కలెక్టర్ తదితర స్థాయిలలో వారికి కేటాయించిన సమయాలలో భూ సమస్యను పరిష్కరించడం కోసం ఈ చట్టం ప్రత్యేకత అన్నారు. గత చట్టంలో రెవెన్యూ అధికారులకు ఎలాంటి సహాయం చేసే అధికారాలు లేక అనేకమంది సివిల్ కోర్టును ఆశ్రయించలేకపోయారని ఇప్పుడు ఆ సమస్య లేదు అన్నారు.దరఖాస్తులను పరిశీలించి ఇరు వర్గాల వారికి నేరుగా నోటీసులు జారీ చేసి బహిరంగ విచారణ చేసి సమస్యను పరిష్కరించడం జరుగుతుంది అన్నారు. అప్పీల్ చేసే ఆప్షన్ ఈ నూతన చట్టంలో ఉందని అన్నారు. తద్వారా అన్యాయం జరిగిన రైతుకు న్యాయం జరిగేందుకు కృషి చేయొచ్చు అన్నారు. రానున్న రోజుల్లో గ్రామ పాలన అధికారి సర్వేయర్ల నియమించి క్షేత్రస్థాయిలో రెవెన్యూ రికార్డుల నిర్వహణ భద్రంగా ఉండటం జరుగుతుందని పారదర్శకంగా వేగంగా సేవల అందుతాయన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరి అభ్యున్నతి కోసం కృషి చేస్తూ దేశానికె ఆదర్శంగా నిలిచింది అన్నారు. గత ధరణి కాలంలో పేద రైతులు నిజమైన లబ్ధిదారులు అనేక ఇబ్బందులకు పడ్డారన్నారు. ప్రస్తుతం భూభారతి నూతన చట్టం ద్వారా రైతుకు నిజమైన లబ్ధిదారులకు వెంటనే క్షేత్రస్థాయిలో వారికి కేటాయించిన సమయాలలో సమస్య పరిష్కరించి భూమిని అప్పగించడం జరుగుతుందన్నారు. గతంలో సాదా బైనామా అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ రూల్స్ భూభారతి చట్టం ప్రకారం రికార్డుల నిర్వహణ చేయడం జరుగుతుంది అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టి పేదవాడి కి కడుపునిండా అన్నం తినే విధంగా చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్ పంపిణీ, స్వయం సహాయక ఆర్థిక అభివృద్ధి, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగులైన యువతి యువకులకు ఉపాధి కల్పన భరోసా కల్పించడం జరుగుతుంది అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా బోనస్, రైతు సంక్షేమం కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికా ప్రకారం ముందుకు సాగుతుందన్నారు. (6) గ్యారంటీలు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె .వీరబ్రహ్మచారి మాట్లాడుతూ గత ధరణి పోర్టల్ సమయంలో రెవెన్యూ అధికారులకు చిన్న సమస్యల పరిష్కారం అధికారం కూడా లేకుండా ఉండేదని పేద రైతులు సివిల్ కోర్టుకు పోలేక ఉండిపోయారని ,ప్రస్తుతం భూభారతి చట్టం ద్వారా వారసత్వ భూముల పంపిణీ, గెట్ టు పంచాయితీలు, తదితర భూ సమస్యలు లేకుండా క్షేత్రస్థాయిలో పరిష్కరించడం కోసం ఈ పోర్టల్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏజెన్సీ చట్టాలకు లోబడి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు, ఈ రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి, ఏడీఏ ఏ.శ్రీనివాస్ రావు, డిపిఓ హరిప్రసాద్, స్థానిక తహసిల్దార్లు బి.విజయ, శారద, ఎంపిడిఓలు విజయలక్ష్మి, మంగమ్మ, పిఏసీఎస్సీ చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి, దుర్గప్రసాద్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు — జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు — మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.



తొవ్వ


సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

ఆదివారం 27 ఏప్రిల్ 2025 — పేజీలు 2


## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిలిపివేత

### నిపుణుల కమిటీ సూచనలతో అధికారుల నిర్ణయం

**నాగర్ కర్నూలు,ఏప్రిల్26:** తెలంగాణ రాష్ట్రాన్ని కుదిపేసిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో గల్లంతైన వారి కోసం గత 63 రోజులుగా అవిశ్రాంతంగా కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇద్దరి మృతదేహాలను వెలికితీసిన రెస్క్యూ సిబ్బంది, మిగిలిన ఆరుగురి కోసం తవ్వకాలు జరుపుతున్నారు. అయితే, టన్నెల్‌లో నిరంతరం పనిచేసిన ఎక్స్‌కవేటర్లు గురువారం బయటకు వచ్చాయి. శిథిలాల తొలగింపు దాదాపు పూర్తయినప్పటికీ, ప్రమాదకరమైన జోన్‌లో మాత్రం ఇంకా తొలగించాల్సి ఉందని అధికారులు తెలిపారు. సాంకేతిక కమిటీ సూచనల మేరకు, సహాయక చర్యలను మూడు నెలల పాటు నిలిపివేశారు.



# బిఆర్ఎస్ రజితోత్సవ సభకు సర్వం సిద్ధం

- దారులంతా గులాబీ మయం - ఎల్కతుర్తి వరకు ఎక్కడ చూసినా గులాబీ మయం

**భీమదేవరపల్లి ఏప్రిల్ 26**

వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నేడు జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను వేడుకగా నిర్వహించేందుకు పార్టీ సిద్ధమైంది. పల్లెపల్లె నుంచి కూడా గులాబీ దండు ఇప్పటికీ కదిలింది. పాదయాత్రలు, ఎడ్ల బండ్లు మీద ఇప్పటికే బయలుదేరారు. సుమారు పది లక్షల మంది వరకు వస్తారన్ని అంచనాతో వేదిక వద్ద ఏర్పాట్లు చేస్తున్నారు. ఎండలు, ఉష్ణోగ్రతలు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వరంగల్ జిల్లాలో ఇప్పటికే 40 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండలోనూ ఎవరూ రాకుండా నీడపట్టున ఉండి మధ్యాహ్నం మూడు గంటలకు వేదిక వద్దకు వచ్చేలా నాయకులు తమ కార్యకర్తలకు సూచిస్తున్నారు. సాయంత్రం ఐదు గంటలకు బీఆర్ఎస్ అధినేత,ప్రస్తుత ప్రతిపక్ష నేత కే. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) నేరుగా హెలికాప్టర్ ద్వారా సభప్రాంగణానికి చేరుకుంటారు. గులాబీ రంగుతో మండలాల లోని గ్రామాలు ముస్తాబయ్యాయి.బీఆర్ ఎస్ ప్రతి ప్రాత్మకంగా నిర్వహిస్తున్న 25 సంవత్సరాల రజతోత్సవ సభను పండుగ కార్యక్రమంగా ఘనంగా నిర్వహించేందుకు పార్టీ వరంగల్ ఉమ్మడి జిల్లా నేతలు అహర్నిశలు కృషి చేస్తున్నారు. 1,200 ఎకరాల్లో సభా సభ వేదికను ఏర్పాటు చేశారు. సభ వేదికపై 500 మంది కూర్చునేవిధంగా వేదికను సిద్ధం చేశారు. వీఐపీ గ్యాలరీకి లక్ష కుర్చీలను ఏర్పాటు చేశారు. సభకు పది లక్షల మంది ప్రజలు హాజరయ్యేందుకు అవకాశం ఉందని నేతలు అంచనాలు వేస్తున్నారు. రాష్ట్రం. నలుమూలల నుండి భారీ ఎత్తున సభకు వస్తారని ఇప్పటికే ముమ్మర ఏర్పాటు చేస్తున్నారు.సభకు వచ్చేందుకు కావాల్సిన రవాణా ఏ ర్పాట్లు పూర్తి చేశారు. సభ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని కార్యక్రమాలు పూర్తిచేశారు.

## భారీగా జన సమీకరణకు ఏర్పాట్లు

**25 లక్షల మంది వస్తారని పార్టీ వర్గాల అంచనా**

**కెసిఆర్ ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి**

**కొత్త చరిత్ర సృష్టిస్తుందని అంటున్న కెటిఆర్**



**హైదరాబాద్,ఏప్రిల్26:**
వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆదివార్ వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో జరుగనుంది. దీనికోసం బిఆర్ఎస్ భారీగా ఏర్పాట్లుచేసింది. దాదాపు 25 లక్షల మంది జనం వస్తారని అంచనా వేస్తున్నారు. అధికారం కోల్పోయాక, పార్లమెంటు ఎన్నికల్లో బొ÷-కబోర్లా పడ్డ తరవాత జరుగుతున్న సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. పార్‌ఈ అధినేత కెసిఆర్ గత కొతకాలంగా ఫామ్‌హౌజ్‌కే పరిమతం అయ్యారు. ఈక్రమంలో ఆదివారం నాటి సభలో కెసిఆర్ ఏం సందేశం ఇస్తారన్నది ఆసక్తిగా ఆమరింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వరంగల్ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఓరుగల్లు వేదికగా జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ సైనికులతో పాటు తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్యనేతలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అయితే, ప్రతి గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఉదయాన్నే గులాబీ జెండాలు ఆవిష్కరించి కదలి రావాలని కేటీఆర్ సూచించారు. పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక సభ కావడంతో, సభకు హాజరయ్యే వారు గులాబీ రంగు దుస్తులు ధరించి రావాలని కోరారు. రాష్ట్ర నలుమూలల నుంచి సభకు తరలి రావాలనే ఉత్సాహం ప్రజల్లో పెద్ద ఎత్తున కనిపిస్తుంది.. వారందరినీ సమన్వయం చేసుకుని అనుకున్న సమయానికి సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళిక వేసుకోవాలన్నారు. పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు తరలి వచ్చే ప్రతి వాహనానికి అన్ని వైపులా గులాబీ జెండాలు కట్టు-కుని ఉత్సాహంగా బయలుదేరాలని కేటీఆర్ సూచించారు. ఇక, ఎండల వల్ల ఇబ్బంది లేకుండా ప్రతి బస్సులో మంచి నీళ్ల బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు-, భోజన వసతులకు సంబంధించిన ఏర్పాట్లు- చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కిండ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ సూచించారు. తెలంగాణ నలువైపుల నుంచి తరలి వచ్చే వాహనాలు ట్రాఫిక్ జామ్ కాకుండా ఇప్పటికే రూట్ మ్యాప్ పంపించాం.. దానికి అనుగుణంగానే ఆయా రూట్లలో సభ స్థలికి చేరుకోవాలన్నారు. సభా ప్రాంగణానికి 30 కిలోమీటర్ల దూరం నుంచి రోడ్లపై ఎక్కడ వాహనాలు నిలపరాదు.. నేరుగా సూచించిన పార్కింగ్ స్థలాలకు చేరుకొని వాహనాలను నిలపాలి.. అనేక ప్రాంతాల్లో పార్టీ వాలంటీ-ర్లు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశర చేయడానికి సిద్ధంగా ఉంటారని తెలిపారు.

# సామాజిక సేవకు గౌరవం.. రాపాక శ్రీశైలం కు డాక్టరేట్



**దేవరుప్పుల ఏప్రిల్ 26**

దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త రాపాక శ్రీశైలం చేస్తున్న సేవలను గుర్తించి హెచ్ఎస్సి యూనివర్సిటీ (నాటా యూఎస్ఏ) హైదరాబాద్ వారు గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేశారు. యూనివర్సిటీకి చెందిన డాక్టర్ ఆనంద్, డాక్టర్ ప్రసాద్ ల చేతుల మీదుగా శనివారం డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పట్టా పొందిన రాపాక శ్రీశైలం మాట్లాడుతూ గతంలో అనియత విద్యా కేంద్రంలో కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా సేవలందించానని, ఏఎస్పి స్వచ్ఛంద సంస్థలో మహిళా సాధికారత దిశగా దేవరుప్పుల చేర్యాల స్టేషన్ ఘన్పూర్ మండలాలలో బ్రాంచ్ మేనేజర్ గా విధులు నిర్వర్తించి మహిళా ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరిగిందని, తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రముఖ ఉద్యమకారుడుగా గుర్తింపు పొందానని, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు దళితులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను ఖండించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ వాడుకుని ఎంతోమంది అభాగ్యులకు న్యాయం జరిగే దిశగా కృషి చేయడం జరిగిందని, మహనీయుల ఆలోచన విధానంలో కులాంతర వివాహం చేసుకొని ఆదర్శంగా నిలిచానని, సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండి అనేక రకాల సేవా కార్యక్రమాల్లో పాల్గొని పేరు ప్రఖ్యాతులు పొందినందుకుగాను హెచ్ఎస్సీ యూనివర్సిటీ హైదరాబాద్ వారు నేను చేసిన సేవను గుర్తించి గౌరవంగా డాక్టరేట్ అవార్డు ప్రధానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ అవార్డు మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి స్ఫూర్తిని అందిస్తుందని నాకు అవార్డు రావడానికి సహకరించిన యూనివర్సిటీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

# లోప పోషణ లేని పిల్లలు గా తీర్చిదిద్దడం అందరి బాధ్యత



**జనగామ, కొడకండ్ల ఏప్రిల్ 26 :**

పుట్టిన పిల్ల వాడు లోప పోషణ లేని బిడ్డగా తీర్చిదిద్దడం, ఆరోగ్యమైన బిడ్డను సమాజానికి అందించడం అందరం బాధ్యత వహించాలని మండల స్పెషల్ ఆఫీసర్ బి. రవీందర్ అన్నారు, శనివారం ఐసిడిఎస్ కొడకండ్ల ప్రాజెక్ట్ స్థాయిలో పోషణ పక్షం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ రవీందర్ హాజరై మాట్లాడుతూ పుట్టిన పిల్ల వాడు లోప పోషణ లేని బిడ్డగా తీర్చిదిద్దడం, ఆరోగ్యమైన బిడ్డను సమాజానికి అందించడం అందరం బాధ్యత వహించాలన్నారు, లోప పోషణ లేని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడానికి అంగన్వాడీ టీచర్ సేవలు వెలకట్టలేనిది కొనియాడారు. కొడకండ్ల ఆయుర్వేదం డాక్టర్ ప్రీతి మాట్లాడుతూ ఒక గర్భిణీ స్త్రీ మూడు నెలల నుండి పిల్లవాడు రెండు సంవత్సరాల వరకు ఉన్న దశను అత్యంత కీలకమని ఈ దశలో తల్లి తీసుకునే పౌష్టిక ఆహారం మంచి అలవాట్లు చాలా ముఖ్యమని తద్వారానే పిల్లవాడి ఆరోగ్యం, మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ దశలోనే పాలు గుడ్లు ఆకుకూరలు వంటి పౌష్టిక ఆహారాలను తీసుకుంటే పిల్లవాడు అనారోగ్యం బారిన పడకుండా మంచి ఆరోగ్యవంతుడిగా పుట్టడం వలన సమాజానికి మంచి బిడ్డను అందించిన వారమవుతామని తెలిపారు. సిడిపిఓ సత్యవతి మాట్లాడుతూ అంగన్వాడీలో అందించే సేవలను అందరు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ పనితీరును మెరుగుపరచాలని పిల్లల సంఖ్యను పెంచాలని లోప పోషణ ఉన్న పిల్లల్ని గుర్తించి ఎన్ఆర్ సి కి రిఫర్ చేయాలని అంగన్వాడి టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మంతాలకు చీరలు స్వర్ణ దామోదర్ రెడ్డి ప్రధానం చేశారు. అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న, గ్రాడ్యుయేషన్ డే, కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ కోఆర్డినేటర్ నేతి సోమయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సరళ, సావిత్రి, తహర బేగం, శ్రీదేవి మల్లీశ్వరి ఝాన్సీ రాణి, హబ్ శారద, పవీత్ర, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు హెడ్మాస్టర్ ప్రభాకర్, రవీందర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# రేగుల తండా హత్య కేసులో నేరస్తుని అరెస్టు

**జనగామ, కొడకండ్ల ఏప్రిల్ 26 :**




ఈనెల 20న మండలంలోని రేగులతండా గ్రామానికి చెందిన గుగులోతు శ్రీను (48)ని కత్తితో పొడిచి హత్య చేసిన నేరస్థుడు గుగులోతు జయరాం (జైత్ రాం) (42) ను పోలీసులు అరెస్టు చేశారు. పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గుగులోతు శ్రీను మండలంలోని రేగుల తండాలో వ్యవసాయం చేసుకుంటూ భార్యా పిల్లలతో నివసిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన నిందితుడు గుగులోతు జయరాం అతని భార్య పిల్లలతో కలిసి 20 సంవత్సరాల క్రితం బ్రతుకుతెరువు కోసం హన్మకొండకు వెళ్లి అక్కడే వాచ్మెన్ గా ఉంటూ కూలి పని చేస్తుండేవాడు, ఐదు నెలల క్రితం ఫైనాన్స్ లో ఆటో తీసుకొని నడుపుకుంటున్నాడు. మృతుడు గుగులోతు శ్రీను, నిందితుడు గుగులోతు జయరాం ఇండ్లు రేగుల తండాలో పక్కపక్కనే ఉండడం వలన మృతుడు గుగులోతు శ్రీనుకు సంబంధించిన ఎద్దులను, నిందితుడు జయరామ్ ఇంటి వెనకాల దారిలో మృతుడు శ్రీను కట్టివేస్తూ ఉండేవాడు. ఈ విషయంలో ఇద్దరు మధ్య తగాదాలు ఏర్పడ్డాయి. దీంతో గుగులోతు శ్రీనును చంపి తన స్థలం జోలికి ఎవరూ రాకుండా ఉండాలని నిర్ణయించుకొని సరైన సమయం కోసం వేచి చూశాడు నిందితుడు జయరాం. సరియైన సమయం కోసం వేచి చూసిన జయరాం ఈనెల 20న రెడ్డి కాలనీలోని తన ఇంటి నుండి శ్రీను ను చంపడానికి ముందే సిద్ధం చేసుకున్న కత్తిని తీసుకొని తన అటోలో బయలుదేరి రేగుల తండాకు చేరుకున్నాడు. అదే రోజు రాత్రి 10:15 నిమిషాల సమయానికి వెంట తెచ్చుకున్న కత్తితో గుగులోతు శ్రీను చాతిపై ఇతర చోట్ల పొడిచాడు. వెంటనే గుగులోతు శ్రీను గట్టిగా అరిచేసరికి ఇంట్లో వాళ్ళు లేవటంతో భయపడి అతను తీసుకొచ్చిన ఆటోలో పారిపోయాడు. నేరస్తుడు జయరాం మృతుడు శీను ను చంపడానికి ఉపయోగించిన ఆటో మరియు కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును చేదించడంలో జనగామ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ పర్యవేక్షణలో, వర్ధపేట ఏసిపి అంబటి నరసయ్య ఆధ్వర్యంలో పనిచేసిన పాలకుర్తి సిఐ జి. మహేందర్ రెడ్డి, కొడకండ్ల ఎస్సై చింత రాజు, హెడ్ కానిస్టేబుల్ కే. రవీందర్ రెడ్డి, కానిస్టేబుల్లు కే.వెంకటేష్, ఎండి. ఇమ్రాన్, రఘుపతి, అశోక్, అరుణ్, శ్రీకాంత్, ఐ డి అసిస్టెంట్ సల్మాన్, లను డిసిపి రాజమహేంద్ర నాయక్ అభినందించారు.

## ఛాంబర్‌లలో వసతులను

# పునరుద్ధరించండి

**- బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**- ప్రధాన కార్యాలయంలో గల పాత భవనం లోని ఛాంబర్ లలో క్షేత్ర స్థాయి పరిశీలన**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 26 :**

బల్దియా ప్రధాన కార్యాలయంలోని వివిధ విభాగాల ఛాంబర్ లలో దెబ్బతిన వివిధ వసతులను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని పాత భవనంలో గల వివిధ విభాగాల ఛాంబర్ లను కమిషనర్ శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి చేయాల్సిన ఏర్పాట్లపై ఇంజనీరింగ్ అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్యాలయాల్లో దెబ్బతిన్న ఫ్లోరింగ్ మరుగుదొడ్లు, నీటి సరఫరాను పునరుద్ధరించడం దెబ్బతిన్న కుర్చీలు టేబుల్స్ స్థానంలో కొత్తవాటిని సమకూర్చడం ఎలక్ట్రికల్ సంబంద సమస్యలను పరిష్కరించడం అవసరమున్న ప్రాంతాల్లో కంప్యూటర్ ల ఏర్పాటు తదితర సమస్యలను గుర్తించి వెంటనే ఏర్పాటు చేసేలా చూడాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఈ ఈ రవికుమార్, డి ఈ లు రాజ్ కుమార్, కార్తీక్ రెడ్డి, జేఏఓ లు సరిత, జగదీశ్వరి, సూపరిండెంట్ రావుల ఆనంద్, ఏఈ లు రాగి శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలిపే విధంగా సోషల్ మీడియా పనిచేయాలి

**కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి అనుమండ్ల ఝాన్సీ రెడ్డి**

పాలకుర్తి ఏప్రిల్26

ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తెలిపే విధంగా సోషల్ మీడియా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సమావేశం శనివారం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఝాన్సీ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని, ప్రజల కోసం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్చుకోలేని ప్రతిపక్ష పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తూ తప్పుడు రాతలు రాస్తూ ప్రజల ఆలోచన విధానాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్న ప్రతిపక్ష నాయకులను కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులు సైనికుల అడ్డుకొని ప్రజలకు వాస్తవాలను తెలియజేస్తూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో సోషల్ మీడియా పరంగా పనిచేస్తున్న ప్రతి ఒక్క కోఆర్డినేటర్ కి తప్పకుండా సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. రానున్న స్థానిక ఎలక్షన్లలో ప్రభుత్వ పథకాలను. ప్రతి గడపకు చేరే విధంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గూడ రవీందర్ అన్ని గ్రామాల సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

